


# నిద్ర పువ్వులు రెండు

వారాహి

"ఇంకోటి తెచ్చాను సార్" అంటూ పంట్లాం జేబులోంచి ఓ విస్కీ సీసాను పైకి తీశాడా కుర్రాడు,

ఆ బాటిల్సు కోసమేనా అన్నట్లు మని షికి మించిన ఆ పంట్లాంని కాళ్ళ దగ్గర నాలుగైదు మడతలు మడచి వేసుకొని ఉన్నాడు వాడు చొక్కా పై జేబు లోని చిన్న చిరుగులోంచి ఓ అగ్గిపెట్టె కనిపి స్తోంది. ఆ జేబులోనో, పంట్లాం జేబు లోనో, ఎక్కడో పడివున్న చిల్లర వాడు నడుస్తూంటే గలగల మంటోంది.

వాడు బాటిల్ని తీస్తూ అతణ్ని చూసి ఓ క్షణం ఆగాడు.

అతను అప్పుడప్పుడే తెరుస్తున్నాడు బరువెక్కిన మత్తు కళ్ళని

అతని కళ్ళు ఎర్రగా నిప్పు కణికల్లాగా వున్నాయ్,

"జోతిగా!— ఇలా... రా....రా.... దర్పంగా, అధికార యుతంగా, మత్తుగా ఉంది అతని కంఠం.

జ్యోతి కొంచెంగా జంకాడు....

ఆ హోటలు రూములో దిగే రకరకాల మనుష్యుల్ని—తాగి, పిలచి తన్నే మృగా ల్ని కూడా—బాగా తెలుసు వాడికి.

అందుకే వాడి కా జంకు.

అయినా తప్పదు. పోతూ వాళ్ళిచ్చే కాసులకోసమైనా అన్నట్టు జ్యోతి బాటిల్ని టీపాయ్ మీదుంచి అతని దగ్గరి కెళ్ళాడు.

అతను పలకలేదు! మళ్లీ కళ్ళుమూసు కొనిపోయాయ్, బరువుగా.

జ్యోతి అడిగాడు, "సోడా కావాలా సార్" అని, ఈ సారయినా సోడా కలుపు కుని తాగుతాడేమో ననుకుని

"చత్! అదిలా పట్రారా" కొత్తబాటిల్ కేసి చూసాడతడు. కళ్ళు తెరవకనే.

ఫర్వాలేదు. మనిషికి తెలివితప్పలేదను కుంటూ కొత్త బాటిల్ని అందించాడు జ్యోతి కొత్తదిస్తూ పాత సీసాని అతనందిస్తే తీసుకుంటూ అన్నాడు: "సార్!.... ఇం దులో ఇంకా కొంత ఉంది సార్" అని

"అది.... నీకు హెహ్! అన్నాడతను వెకిలిగా.

జ్యోతి ఏం మాట్లాడ లేదు.

వికారంగా నవ్వుతూ కళ్ళు తెరచాడ తను. 'ఎంట్రా!....అలా....మిటకరిస్తావ్ నీకేమో కొతయినట్టు" అతని మాటలో హేళనకే ఎక్కువ భాగం

"సార్....చాలామంది సోడాతో తాగు తారే....మరి.... మీరు అలగే మెల్లగా మాట మార్చబోయి, అతను వినడం లేదని అనుమానంతో ఆపాడు జ్యోతి. బొడబొడ మంది సీసా.... అతనొక గ్రుక్క మింగి, కళ్ళు తేల్చి ఆగాడు.

"ఓష్!.... అదా?.... అది.... మన కున్న గొప్పతనమోయ్.... మిలట్రియా?

మజా కానా" గొప్పగా తన అకు పచ్చ ఖాకీ కాలరెత్తుకున్నాడు.

బుజావుపరచేలా మరో గ్రుక్కెడు మింగి "నువ్వు.... ఓ చుక్క వేస్తావా' అనడిగాడు ఇకిలిస్తూ.

వద్దు సార్" అన్నాడు జ్యోతి సాదాగా.

"ఏం"

"మా అమ్మకి పెద్ద రోత సాల్:"

పెద్ద రోతా:?.... హెహ్.... ఎంత చెడ్డరా? మళ్లీ హేళనే స్ఫురించింది అతని కంఠంలో.

హేళనకాదు నిజమే అన్నట్టు సంజాయిషిలాగా, చెప్పాడు జ్యోతి" సానారోత సార్ మా అబ్బ కూడా మీలాగే తెగ తాగుతాడంటే కోప్పడి.... కోప్పడి.... కడాకు వదినేపింది: సార్?

అతనేం పలక లేదు....రెండుసార్లుగా రెండేసి గ్రుక్కలు మింగాడు.

"సార్ మెల్లగా అందుకున్నాడు జ్యోతి మీకు తెల్దు సార్! మీ అమ్మకూడ సెబితే మీరు కూడా ఇంటారు సార్!

ఈ సారి కూడా అతను మౌనంగా ఇంకో గ్రుక్కెడు తాగాడు, అంత వరకు మూసుకుపోయిన కను రెప్పల్ని తెరచి పట్టు బలవంతంగా తెరవగలిగాడు సగం మాత్రమే. ఆ కళ్ళలోని ఎరుపు రంగు మరో వన్నె సంతరించుకుంది.

అంత మైకంలోనూ అతని మాటలు పట్టు వదలి సడలి పోక విడివిడిగా వెలువడినయ్ ఒరే జోతిగా.... సాయ.... మహాలు కాద.... గంగన్న మునలాడి కొట్టు.... ఇంకా ఉందట్రా?

ఉంది సార్!.... ఇప్పుడు కొట్టు బాగా పెద్దదయినాది సార్.... సోడాలు కూడా పడుతున్నారు—నాకు అమునలాడు బాగా ఎరిక సార్.... మీకు—సార్! సార్!

బరువుగా క్రుంగినట్టు ముడతలు పడ్డ ఆ కనురెప్పల క్రిందుగా—, కారుమబ్బుల


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు !

కింద వున్న రెండు చంద్ర కళ్ళలాగా— ఎర్రగా అవుపించాయి. అతని మైకం కమ్మిన కళ్ళు,

జ్యోతి ఓ క్షణం ఆగి, తలుపులు దగ్గరగా మూసి, వరండాలోకి వచ్చి గోడ వారన చతికిల పడ్డాడు.

సాయంత్రం నాలుగు గంటల ఎర్రటి ఎండ ఇంకా తీక్షణంగా మండిపోతుంది. అంత ఎరుపు కాకపోయినా బాగా ఎర్రగానే ఉన్నాయి. ఇంకా అతని కళ్ళు. వాటిలో ఇప్పుడు మైకం లేదు కానీ ........

....పదమూడేళ్ళ క్రితం వదలి పెట్టేసి పారిపోయిన కొడుకు తన కన్న తల్లిని చూడబోతున్న మమత మగతగా పులుముకుని ఉంది ....

ఆ కళ్ళు "సాయిమహల్" థియేటర్లోని కొట్టు యజమాని గంగన్న తాత కళ్ళని నవ్వుతూ నలుకరించాయి.

గంగన్నతాత మాత్రం "ఎవఱ్ఱానువ్వు" అన్నట్టు చూశాడు.

అతను నవ్వాడు "నే ను తా తా!.. మాదమ్మ కొడుకుని ....మాదమ్మ ...."

ఓ క్షణం తీవ్రంగా ఆలోచించాడు తాత. "మాదమ్మ !?" అని అనుకున్నాడు మనసులోనూ, పైకిమెల్లగానూ.

"ఓరి....ఓరి....నువ్వు....నువ్వు సూరన్న వట్రా" అనేసరికి, గట్టిగా నవ్వేశాడతను ఆనందంతో.

"అవును తాతా....నేనే....సూరన్నని. బావున్నావా?"

ఇంతలో బీడీ లడగొచ్చిన వాళ్ళకెవరికో సరఫరా చేయడంలో మునిగిపోయాడు గంగన్నతాత—

"—అ!....గెట్టాగున్నావు? ఏం కత? ' అంటూ వెనక్కి తిరిగాడు తాత.

"బాగానే ఉన్నాను ....మిలట్రీలో సేరిపోయాను.... అయితే, ఇప్పుడింక ఈడనే ఉండి పోతాన్లే.... అవును గానీ తాతా, మాయమ్మ ఎట్టాగుంది?....ఏడుంది ...పోవాలా తాతా.... సూడాల సూరన్న మాటల్లో, చూపుల్లో, ఓ తహ తహ తారట్లాడుతోంది.

"గెట్లాగుంది? ...బాగానే ఉంది .... కాలువ బందు కివతాలే గుంది.... రానీ, కుర్రాడు రానియ్, తోడిచ్చి పంపుతా .... సిగిరెట్టు కాలుస్తావా?.... ఏం బ్రాండు? 'వద్దులే తాతా .... బాగా ముసల్దయి పోయిందా?"

కొడుకుండ"నేదునే.... అయినా, దాని బట్టి నెట్టుకొత్తుందాది బండిని"

సూరన్న గొంతులో అడ్డు కొయ్యపడ్డట్టయి. ముఖం నల్లపోగా, కళ్ళు మరింత

అని మాత్రం వదలగలిగాడు.

సూరన్న భావాలతో గంగన్న తాతకి నేం ఉంది గనుక?

"అవునురా సూరన్నా.... అవున్లె, కేంతెలుసుద్ది.... నువ్వెళ్ళి పోయావా. నా, సాలా కట్టాలు పడ్డాదినే!....సిం బావ ఉండబట్టి సరిపోయింది. ఈదు ట పడక పోతుంది....కడాకు, సింగన్న బావే అన్నీ అయ్యేడు.... వోరికీతెలీదు, కొడుకు పుట్టేదాకా ....ఆదిప్పుడు— జ్యోతిగారు "పొసను ఓటలు " లో పన్జె స్తుండు—సింగన్నబావతెగతాగడం మరిగి ....సూరన్నా ఓ రవ్వ కూకోరా....ఎంక ట్రాము దొచ్చిండు.... సోడాలిచ్చి లెక్క తీసికునేను .... "

గంగన్న తాత మెల్లగా చావులాంటి కబురు చెప్పి తన జోలికి పోయాడు ....

సూరన్న కూర్చోలేదు.... కదలి పోయాడు....

* * *

సూటుకేసు సర్దుకుని, గోడవారనబెట్టి, దానికి ఆని నేలమీద జారగిల బడ్డాడు సూరన్న.... చుట్టూ లోకమే లేనట్టు ....

అతని చేతుల్లో ఖాళీ విస్కీ సీసా పొరలాడు తోంది....

కళ్ళల్లో నీళ్ళు పొరలాడు తోంది ....

వస్తూ ఆగి పోయాడు జ్యోతి అతని వాలకం చూసి.

సూరన్నపలకలేదు. అతని భావ రహితమైన కళ్ళు జోతి వేపుకి మళ్ళాయి. వాటిలోని లోతైన శూన్యం వాణ్ణి మింగే సేలాగు ఉరిమింది. వాణ్ణి.

జ్యోతిని బెరుకు ఆవహించింది.

లేటాయి పోనాది సార్.... ఇంకోటి తెచ్చాను సార్ అంటూ అతని దగ్గరికి నడచి తెచ్చిన విస్కీ బాటిల్ని అతని మొహం ముందుకి చాచాడు జ్యోతి.

సూరన్న ఉద్వేగంతో ఉప్పొంగి పోయాడు. అతని కళ్ళలో బాకులు నిలిచాయ్. భయంగా ఓ విసురు విసిరాడతను తన చేతిని జ్యోతి చేతిలోంచి అ నిండు విస్కీ సీసా గది మూలకెగిరి పడి మూడుముక్క లయ్యింది.

జ్యోతి అదిరి పడ్డాడు బిత్తరపోయి

నిప్పు కక్కే అతని కళ్ళను చూసి బెదిరి పోయ్యాడు—

వాటిలోంచి జారి రాకే నీళ్ళని చూసి విస్తుపోయాడు—

కలలోని మనిషిలాగా నెమ్మదిగా పైకి లేచాడతను.

జ్యోతి ఓ అడుగు వెనక్కి వేశాడు.

ఇంకా తాగుతారేమో ననుకున్నా సార్"
నసిగాడు వాడు.

అతను మౌనంగా గంభీరంతో కలిపి అనుభవించినట్లు, ఖారంగా అన్నట్లు కది లాడు సూటుకేసు చేత్తో పుచ్చుకుని వాడి ముందుకొచ్చి వాడి కళ్ళలోకి తదేకంగా గ్రుచ్చి గ్రుచ్చి చూస్తూంటే ఆ కుర్ర కుంకకి కళ్ళ నీళ్ళు పర్యంతమైంది.

ఆ నిశబ్దం భరించలేక— ఎల్లిపోతు న్నారా సార్ అని మాత్రం అనగలిగాడు వాడు.

ఈ సారి కూడా అతను పెదవి కదుప లేదు.

చిందరవందరగా ముడిపడే తీవ్రమైన ఆలోచనల మధ్య ఊగిపోతున్నాడతను.

"సార్!.... మీ....అమ్మ...."

"జ్యో—తీ!" మౌనంగా పిలిచాడతను ఆ పిలుపులోని వికారం విని చలించి పోయాడు జ్యోతి.

జ్యోతి....మీ అమ్మ నిన్ను కాదన్నట్టు వదలేసి.... మరిస్తే ఏం చేస్తావురా"

నిలదీసి అడుగుతున్నాడతను, సాక్షిని లాగా. మతి చెదిరిన వానిలాగ.

అతని కంఠంలోని కఠినత్వం విని ఏవ్వెరబోయ్యాడు, జ్యోతి.... వాడికి కాళ్ళు నిలవడంలేదు.

ఉద్రేకంతో ఊగిపోతూ అతను వేసిన ఆ అసందర్భపు ప్రశ్నకి, ఏదో ఒకటి చెప్పక తప్పదని, చేతిలోని విస్కీబాటిల్ని యధాలాపంగా చూస్తూ యాంత్రికంగా— తాగుతాను సార్— అన్నాడు వాడు, గొంతు పెగిలించి తల పైకెత్తి.

"పెడీమంది వాడీ చెంప....

అంతే!—

బైర్లు కమ్మిన్న వాడి కళ్ళు సద్దుకుని మామూలుగా చూసే లోపుగానే అతను మూడు అంగల్లో మేడ దిగివెళ్ళి పోయాడు.

క్రిందికి దూకి వచ్చి అతను హోటలు యజమాని ముందు ఛకచకా చెప్పుకు పోయాడు.

యాభై అడ్వాన్సు ఇచ్చాను. బిల్లు చూసు కోండి.... రెండు టిఫీన్లూ, ఓ భోజనం

బాడుగా దిక్కుమాలిన తాగిన సీసాలు పెధవ్వి రెండు.... మూడోది గదిలో పగిలి ఉంది.... ఈ వందా తీసుకోండి....లెక్క గట్టి మిగిలింది....జోతి గాడికివ్వండి— తాగి చెడకుండా చూసుకోండి అంటూ, విసురుగా గాలిలా. మరో అంగతో బయట పడ్డాడు సూరన్న.........................

